# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ డిమాండ్
- గ్రామపంచాయతీ జిల్లా అధికారికి ఐఎఫ్‌టియు జిల్లా ప్రతినిధి బృందం వినతి



**శామ్, జనవరి05(కెరటం ప్రతినిధి)**

గ్రామపంచాయతీ కార్మిక సమస్యల పరిష్కరించాలని కోరుతూ గురువారం ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ జిల్లా అధికారికి ఐఎఫ్‌టియు జిల్లా ప్రతినిధి బృందం వినతిపత్రం వినతిపత్రము ఇవ్వటం జరిగింది. అనంతరం ఇఫ్టు జిల్లా కార్యదర్శి డి.ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మిక సమస్యల పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇప్పటివరకు చేయలేదనిఅనారు. కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వకుండా నెలల తరబడి ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు. 30% పిఆర్‌సి అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. గ్రామపంచాయతీలో శుభ్రంగా ఉంచుటలో కార్మికుల శ్రమ ఎంతో దాగి ఉందని చిన్న పంచాయతీగా చేసిన కేసీఆర్ ప్రభుత్వం కార్మికుల శ్రమను గుర్తించకుండా కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేస్తుందని అన్నారు. పంచాయతీని శుభ్రంగా ఉంచడంలో పచ్చదనంగా ఉంచటంలో కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వీరి యొక్క శ్రమను గుర్తించడం లేదని అన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు సీఎం పీఎఫ్ సౌకర్యం కల్పించాలని పని భద్రత కల్పించాలని పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని పని భారం తగ్గించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సహజ మరణానికి ఐదు లక్షలుట్క ప్రమాద మరణానికి 10 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని అన్నారు. వారానికి ఒకరోజు సెలవు అమలు చేయాలని కోరారు. ప్రతినెల ఆరోగ్య కిడ్స్ వస్తువులు రెగ్యులర్గాఇవ్వలని అన్నారు. ఈ కార్యక్రమీంలో జిల్లా అధ్యక్షులు అర్ ,మదుసూధన్ రెడ్డి ఈపాధ్యక్షు రమేష్ .కొశాదికారి పి.సతీష్ నాయకులు వెల్పుల రమేష్ ,గౌస్, ఎర్రయ్య, లింగయ్య పాల్గొనారు.







## మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ఘన సత్కారం

**ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు**

**శామ్, జనవరి05(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాత పాల్వంచలోని కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు గృహంలో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే తాతా మధుతో పాటు కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావును కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు మంత్రి, ఎమ్మెల్సీకి, ఎమ్మెల్యే వనమాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి వరద బాధితుల గోడు పట్టదా..?

- పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, పట్టాలు ఇవ్వాలి
- కొత్తగూడెం ధర్నా చౌక్‌లో కొనసాగుతున్న 145వ రోజు నిరసన దీక్ష
- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, గుండాల ఎంపిపి ముక్తీ సత్యం



**శామ్, జనవరి05(కెరటం ప్రతినిధి)**

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోర రవి అధ్యక్షతన 145వ రోజు నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్ష నుద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం మాట్లాడుతూ గోదావరి వరద బాధితులకు, పేదలకు హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఇంటి స్థలాలు ఇచ్చి,పట్టాలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గత 143వ, రోజులు బూర్గంపాడు మండలంలో కొనసాగిన ఆందోళన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం ధర్నాచౌక్‌లో 2వ రోజు ధర్నా కొనసాగుతుందని, ధర్నా శిబిరం వద్ద వరద బాధితులు, పేదలు గత ఐదు నెలలుగా ఇంటి స్థలాలు కేటాయించాలని ఆందోళన కొనసాగిస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పేదలందరూ 437/1 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో, టెన్ టెంట్ వేసుకొని ఆందోళన కొనసాగిస్తున్న చోటనే గుడిసెలు నిర్మించుకొని, నివసిస్తున్న తరుణంలో కొద్ది రోజుల క్రితం ఫారెస్ట్ అధికారులు, దౌర్జన్యానికి పాల్పడ్డా సందర్భంగా హైకోర్టును ఆశ్రయించడంతో

నిరు పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలని, హైకోర్టు తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. వరద బాధితులకు కేసీఆర్, ఇచ్చిన హామీని, వెంటనే అమలు చేయాలని, బూర్గంపాడు మండలం, ముసలిమడుగు, రామాపురం ప్రాంతంలో 437/1 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని,వరద ముంపు బాధితులకు, పేదలకు,ఇంటి స్థలాల క్రింద కేటాయించాలని, డిమాండ్ చేస్తూ, ఈ పోరాటం కొనసాగుతుందని,ఆవునూరి మధు, ముఖ్య సత్యంలు స్పష్టం చేశారు. ఈ పోరాటానికి ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు, ఆదివాసి సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు, వివిధ ప్రజాసంఘాలు తమ మద్దతుని ఇవ్వాలని,విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి, ఐఎఫ్‌టియూ జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కుంజా కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, కుంజ భద్రమ్మ, పొనగంటి వెంకన్న, ఆర్ లక్ష్మి, నాగన్న, భవాని తదితరులు పాల్గొన్నారు.

